# బాప్తీస్మమిచ్చే యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చాడు

**ప్రార్థన :** "ప్రియమైన యేసు ప్రభువా, నీవు అద్వితీయుడవైన ఒకే దేవుడవని అయినా నీవు ముగ్గురు వ్యక్తులని, విశ్వాసులు నిన్ను పరిశుద్ధ త్రిత్వమని అంటారని పిల్లలు గ్రహించడానికి ఈ అధ్యయనం సహాయపడేలా చేయి"

పిల్లల వయసులు మరియు వారి అవసరాలకు తగిన అభ్యాస కార్యక్రమాలను క్రింది వాటి నుండి ఎన్నుకోండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ యేసు బాప్తీస్మమును గూర్చి **మత్తయి 3:1–17** ఆధారంగా చెప్పాలి లేదా చదవాలి.

**వివరించండి :**

- త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తులు కలిసి పనిచేస్తారని యేసు బాప్తీస్మం చూపించింది.
- ఆ ముగ్గురు వ్యక్తులు ఒకే దేవుడు. మరియు ఒకటిగా పనిచేస్తారు. వారు ముగ్గురు దేవుళ్ళు కాదు.
- ఒకే దేవునిలో ముగ్గురు వ్యక్తులుండడం కేవలం దేవుడు మాత్రమే గ్రహించగల గొప్ప మర్మం.



ఈ ప్రశ్నలడగండి *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- యోహాను ఎవరి కొరకు మార్గం సిద్ధపర్చాడు? *(3వ వచనం)*
- యోహాను తమకు బాప్తీస్మమిచ్చినప్పుడు ప్రజలేం చేశారు? *(వారు తమ పాపాలు ఒప్పుకొన్నారు. 6వ వచనం)*
- తమ పాపాలను ఒప్పుకోని మత నాయకులను యోహాను ఏమని హెచ్చరించాడు? *(8వ వచనం)*
- పశ్చాత్తాపపడిన ప్రజలకు యేసు దేనిలో బాప్తీస్మమిస్తాడు? *(పరిశుద్ధాత్మలో 12వ వచనం)*
- తనకు బాప్తీస్మమివ్వమని యేసు ఎందుకు కోరాడు?*(ఏది సరియైనదో దానిని చేయడానికి, పాపులకు మాదిరిగా, 15వ వచనం)*
- త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తులు బాప్తీస్మంలో ఏ విధంగా కనబడ్డారు? *(కుమారుడు బాప్తీస్మం పొందాడు, పరిశుద్ధాత్ముడు ఆయనపై దిగి వచ్చాడు మరియు తండ్రి మాట్లాడాడు. 16–17వచనాలు)*

యేసు బాప్తీస్మంలో త్రిత్వం ఏ విధంగా పనిచేసిందో వివరించే **నాటికను ప్రదర్శించండి** (మత్తయి 3:1–7)

- ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో సంప్రదించి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- మీ బోధనా సమయాన్ని పిల్లలతో కలిసి నాటికను సిద్ధపర్చడానికి ఉపయోగించండి.

- కథలోని అన్ని భాగాలను ప్రదర్శించనవసరంలేదు.
- చిన్న పిల్లలు సిద్ధపడడానికి పెద్దపిల్లలు సహాయం చేయాలి.
- పెద్దపిల్లలు లేదా పెద్దవారు – బాప్తీస్మమిచ్చు యోహాను, యేసు మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్నపిల్లలు ప్రజలు, పరిసయ్యులు మరియు సద్దూకయుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** మత్తయి 3:1–12 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "బాప్తీస్మ మిచ్చు యోహాను ఏమంటున్నాడో వినండి అనాలి.

**యోహాను :** గట్టిగా "ప్రభువు రాకడకు సిద్ధపడండి, మీ పాపాలను బట్టి పశ్చాత్తాపపడండి."

**ప్రజలు :** నేను నా పాపాల కొరకు పశ్చాత్తాపపడుతున్నాను. దయచేసి నాకు బాప్తీస్మమివ్వండి.

**పరిసయ్యుడు :** నేను ఎంతో నిష్ఠగల మత నాయకున్ని నేను నా జీవితం మార్చుకోవల్సిన అవసరంలేదు.

**సద్దూకయుడు :** నేనెంత మంచివాన్నో చూపెట్టడానికి బాప్తీస్మం తీసుకొంటాను. నేను పశ్చాత్తాపపడవల్సిన అవసరంలేదు.

**యోహాను :** గట్టిగా "పరిసయ్యులారా మీరు పాముల వంటివారు! మీ హృదయాలను మార్చుకోండి. పరిశుద్ధాత్మలో మీకు బాప్తిస్మమివ్వగలవాడు త్వరలో వస్తాడు. దేవునికి లోబడండి, లేనట్టయితే మీరు దేవుని తీర్పుకు మరియు ఆయన కోపాగ్నికి లోనవుతారు.

**కథకుడు :** మత్తయి 3:13–17 నుండి కథలోని రెండవ భాగం చెప్పండి. తర్వాత యేసు బాప్తీస్మమిచ్చు యోహానుతో ఏమంటున్నాడో వినండి అనాలి.

**యేసు :** యోహానూ! నాకు బాప్తీస్మమివ్వు.

**యోహాను :** కాని నేనాపని చేయడానికి యోగ్యుడను కాను. నీవే నాకు బాప్తీస్మమివ్వాలి.

**యేసు :** ఈ విధంగా చేయడం ఇప్పటికి మంచిది. పాపులకు మాదిరిగా నేనుండాలి.

**యోహాను :** యేసుకు బాప్తీస్మమిచ్చినట్టుగా చేయాలి. తర్వాత ఆకాశం వైపు చూస్తూ "చూడండి ఆకాశం నుండి పరిశుద్ధాత్ముడు పావురంవలె యేసు పైకి దిగివస్తున్నాడు.

**ప్రజలు :** పైకి చూస్తూ గట్టిగా "వినండి! ఆకాశం నుండి ఒక స్వరం వినిపిస్తుంది."

**యోహాను :** యేసును గూర్చి తండ్రియైన దేవుడు ఆకాశం నుండి ఏమని పలికాడో విన్నారా! "ఈయన నా ప్రియకుమారుడు ఈయన యందు నేనానందిస్తున్నాను" అన్నాడు. దేవుడు మనతో మాట్లాడాడు!

**కథకుడు :** నాటిక ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.

**అడగండి :** త్రిత్వంలోని వ్యక్తులు కలిసి పనిచేయడం గూర్చి వివరించగల ఉదాహరణలు తెలుపమని పిల్లల నడగండి. పిల్లలు వీలైతే ఉదాహరణల నివ్వాలి. వాటిలో సృష్టికార్యం, యేసు పునరుత్థానం మరియు మన రక్షణలు కూడ ఉండాలి.


**కంఠత వాక్యం :** లూకా 9:35. "ఈయన నే నేర్పరచుకొనిన నా కుమారుడు; ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములోనుండి పుట్టెను."

**కవిత :** కీర్తన 2:7,8,10 మరియు 11 వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున కంఠతా చెప్పండి.

క్రిందికి దిగివస్తున్న పావురపు బొమ్మను వేయమని పిల్లలకు చెప్పండి. వారు ఆ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపించి, మన పాపాలను క్షమించమని యేసు నామంలో తండ్రియైన దేవున్ని మనం అడిగినప్పుడు యేసు మనకు పరిశుద్ధాత్మలో ఏ విధంగా బాప్తీస్మమిస్తాడో అది వివరిస్తుందని చెప్పండి.

ఒకవేళ పెద్ద పిల్లలకు ఇష్టమైతే త్రిత్వంలోని వ్యక్తుల పటాలను గీయవచ్చు :






లేదా పెద్ద పిల్లలు యేసు బాప్తీస్మమును గూర్చి కానీ త్రిత్వమును గూర్చి కాని ఒక పాట లేదా కవిత వ్రాయాలి.

**ప్రార్థన :** "పరిశుద్ధుడవైన దేవా నీవే ఏకైక సత్యదేవుడవు. ఒక్కరిలో ఉన్న ముగ్గురు ఏకదేవుడవు నీవే తండ్రి కుమార పరిశుద్ధాత్మునిగా ఉన్నందుకు నిన్ను స్తుతిస్తున్నాము. మాకీ విషయం అర్థం కాదు కాని మేము నిన్ను విశ్వసిస్తున్నాము. మేము నీ పిల్లలమగునట్లు నీ ఆత్మలో మాకు బాప్తీస్మమిచ్చి యేసు జీవంలోకి మార్చినందుకు వందనాలు."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net